అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 03 ఆగస్టు 2025 పేజీలు : 04

ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

సోమందేపల్లి ఆగస్టు 2 ప్రభాతవార్త

రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సవితమ్మ పేర్కొన్నారు . స్థానిక ఎంపీడీవో మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి, సంక్షేమ పథకాలను కేవలం ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబునాయుడు చేపట్టారన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి, కార్మికులకు, పేదలకు అండగా నిలిచామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా వితంతువులకు స్పౌజ్ పెన్షన్లు అందజేశామన్నారు. 63.71 లక్షల మందికి 28 రకాల పెన్షన్లకు రూ.2,750.96 కోట్లు అందజేస్తున్నామన్నారు. చేనేతల ఆర్థిక వృద్ధికి ఈ నెల ఏడో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామన్నారు. మగ్గం ఉన్న వారికి 200 యూనిట్లు, మర మగ్గం ఉన్న వారికి 500 యూనిట్లు ఉచితంగా అందజేస్తున్నా మన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇలా ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నామన్నారు. సోమందేపల్లిలో అభివృద్ధికి పెద్దపీట మండలంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. మండలంలో 130 మందికి స్పౌజ్ పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 6,446 రైతన్నలకు మొదటి విడతగా రూ.7 వేలు చొప్పున రూ. 4.32 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా కొందరి రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు పంపిణీ సమస్యలు తలెత్తాయని, వారి ఖాతాల్లోనూ

మిగతా 4 లో...

అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం 2025-26 మొదటి విడత ప్రారంభం

- జిల్లాలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి - ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ శివనారాయణ్ శర్మ

చెక్కును అందజేస్తున్న ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ శివనారాయణ్ శర్మ, తదితరులు

కూడేరు, ఆగస్టు 02 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహించిన "అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం" 2025 26 మొదటి విడత ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, తహసీల్దార్ మహబూబ్ భాష, సర్పంచ్ లాలితమ్మ, ఎడిఏ అల్తాఫ్ భాష, మండల వ్యవసాయ శాఖ అధికారి శివకుమార్, టీడీపీ మండల కన్వీనర్ మురళి,బీజేపీ కన్వీనర్ మాస్ నాగరాజు, జెఎస్పీ కన్వీనర్ జె నగేష్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఇచిన హామీలలో భాగంగా నేడు ముఖ్యమంత్రి దర్శి నుండి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో పీఎం కిసాన్ కింద రూ.55.13 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.137.82 కోట్లు వెరసి రూ.192.95 కోట్లను రైతుకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో మన రాష్ట్రంలో ఈ పథకం కింద పెద్దఎత్తున రైతులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతోందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు ఈ పథకం కింద లబ్ధి చేకూర్చడం జరుగుతోందని, ఇందులో ఏవైనా సమస్యలు ఉంటే మాకు తెలపాలని, వాటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున రైతులకు మేలు చేకూరేలా మన రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏడాదిలో మూడు విడతల్లో 14 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలను వెరసి మొత్తం 20 వేల లబ్ది చేకూరుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన 13,500 రూపాయల కన్నా మిన్నగా కూటమి ప్రభుత్వం 20వేల రూపాయలు ఇస్తోందని తెలిపారు. రైతుల ఈకేవైసి పెండింగ్ లేకుండా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెం గ్రామం నుండి మొదటి విడత 2025 26 నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ పథకానికి ముఖ్యంగా సన్నకారు మరియు చిన్న రైతులు, దేశీ కౌలురైతులు, పీఎం కిసాన్ ప్లాన్‌లో ఉన్న వారు అర్హులన్నారు. విడతల వారిగా కేంద్ర భాగం, రాష్ట్ర భాగం మొత్తంగా ఒకటవ విడతగా 2,000+5,000 కలిపి 7,000, రెండవ విడతగా 2,000+5,000 కలిపి 7,000, మూడవ విడతగా 2,000+ 4,000 కలిపి 6,000 మొత్తం మూడు విడతల్లో 20,000 జమా చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 46.86 లక్షల మంది అర్హులైన రైతులకు ఈ సహాయం అందుతోంది. కేంద్రం 831.53 కోట్లు, రాష్ట్రం 2,343 కోట్లు వెరసి 3174.53 కోట్ల రూపాయల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద కూడేరు మండలంలోని 9,454 మంది రైతులకు 6.62 కోట్ల రూపాయల మెగా చెక్కును ఇంచార్జి జిల్లా కలెక్టర్, తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులను బిక్షగాళ్లు అనుకుంటున్నారా..!!

- భిక్షం వేసినట్లు రూ.7 వేలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు - కూటమి ప్రభుత్వంపై సిపిఐ జగదీష్ ఫైర్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు జగదీష్

గుంతకల్లు, ఆగస్టు 2 ప్రభాతవార్త

దేశానికి అన్నం పెట్టే రైతన్నను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిక్షగాళ్లుగా చూస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ పేరుతో ప్రభుత్వాలు 7 వేలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. శనివారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాదికి 20 వేలు ఇస్తే ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. జిల్లాలో 8 లక్షల ఎకరాలు సాగు భూమి వుందని, జూన్, జూలై మాసాల్లో వర్షాలు రాకపోవడంతో కేవలం 3 లక్షల ఎకరాల్లో మాత్రమే రైతులు విత్తనం వేశారన్నారు. రైతుల ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వాలు వారి అప్పులను ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎరువులు, రైతులు వాడే పనిముట్లు 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలన్నారు. హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తిచేసినా, పిల్లకాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. పంట నష్టపోతున్న రైతులకు ప్రతినెలా కరువు పెన్షన్ ఇవ్వాలని కోరారు. శ్రీశైలం, తుంగభద్ర, గండికోట నుండి నీటిని పొలాల్లోకి పంపించడానికి డిస్ట్రిబ్యూటరీ, పిల్ల కాలువలు లేవన్నారు. ఏర్పాటు చేయకపోగా 80 వేల కోట్లుతో బనకచర్లకు నీళ్లు తెస్తామని చెప్పడం సిగ్గుచేటనారు. ప్రభుత్వం స్పందించి డిస్ట్రిబ్యూటరీ ద్వారా పంట పొలాలకు నీరు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, నాయకులు పుల్లయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

రాగులపాడు లిఫ్ట్ నుండి 10 పంపులతో నీటి ఎత్తిపోతలు..!

- హంద్రీనీవా చరిత్రలో ఆవిష్కృతమైన సరికొత్త రికార్డు -3,150 క్యూసెక్కుల మేర పారుతున్న కృష్ణా జలాలు

రాగులపాడు లిఫ్ట్ నుండి 10 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్న దృశ్యం

నిండుగా వంతెనను తాకుతూ ప్రవహిస్తున్న హంద్రీనీవా ప్రధాన కాలువ

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

అసాధ్యం..సుసాధ్యమైంది. రాయలసీమ జిల్లాలకు వరప్రసాదిని అయిన హంద్రీనీవా కాలువ నీటి ఎత్తిపోతల్లో సరికొత్త రికార్డు శనివారం ఆవిష్కృతమైంది. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామం వద్దగల 8వ లిఫ్ట్ నుండి 10 పంపులతో కృష్ణా జలాలను ఎత్తిపోస్తున్నారు. 10 పంపులను ఆన్ చేయడం ద్వారా హంద్రీనీవా ప్రధాన కాలువలో 3,150 క్యూసెక్కుల నీరు జీడిపల్లి వైపు పరుగులు తీస్తుండటంతో నిండుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత హంద్రీనీవా ప్రధాన కాలువను 3,650 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయాలని నిర్ణయించి పనులు ప్రారంభించి కేవలం 100 రోజుల్లో మొదటి దశ కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడంతో అసాధ్యమనుకున్నది సుసాధ్యమైంది. కాగా ఉదయం దాదాపు గంటపాటు 10 పంపులతో ఎత్తిపోతలు కొనసాగింగిన అధికారులు ఆ తరువాత ఒక పంపును ఆఫ్‌చేసి 9 పంపులతో ఎత్తిపోతలు కొనసాగిస్తున్నారు. 2013 నుండి హంద్రీనీవా కాలువకు నీరు వస్తుండగా ప్రతి ఏడాది గరిష్టంగా 6 పంపులతో మాత్రమే నీటిని ఎత్తిపోసినట్లు తెలుస్తోంది. జూలై 17న కర్నూల్ జిల్లా మల్యాల వద్ద నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాలువకు నీటి విడుదల చేశారు. ఈ క్రమంలోనే 22వ తేదీ నుండి రాగులపాడు లిఫ్ట్ నుండినీటి ఎత్తిపోతలు ప్రారంభంకాగా అతితక్కువ సమయంలోనే 1.68 టీఎంసీల నీటి సామర్థ్యంగల బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయం నిండటంతో అక్కడి నుండి నీటిని 11.100 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యంగల పీఏబీఆర్ జలాశయం విడుదల చేస్తున్నారు.

భారత సైన్యానికి 10 లక్షలు విరాళం

- కుమారుడు పుట్టినరోజు సేవకు అంకితం చేసిన ఆలూరు కుటుంబం ఆదర్శం

- జన్మదిన వేడుకకు ఒక కొత్త నిర్వచనం - సేవతో సంతోషం ఆలూరు సాంబశివారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి దంపతులు

చెక్కును అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి

తమ కుమారుడు ఆలూరు విరాట్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 2, (ప్రభాతవార్త బ్యూరో)

గత పది సంవత్సరాలుగా మా కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజును జరుపుకునే ప్రతి సంవత్సరం మేము ఆనందాన్ని కాకుండా సేవ, కరుణ, బాధ్యత అనే విలువలతో నిండిన దారిలో ముందుకెళ్తూ వచ్చామని ఆలూరు దంపతులు ఆలూరు సాంబశివారెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి చెబుతున్నారు. ప్రతి సంవత్సరం ఆలూరు ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపట్టి, ఆరోగ్య రంగం, పర్యావరణ పరిరక్షణ, పేదలకు మద్దతు, వృద్ధుల ఆదరణ వంటి అంశాల్లో అందరిని చేరువయ్యే ప్రయత్నం చేశామన్నారు.ఈ ఏడాది (2025) మరింత బాధ్యతతో మూడు ముఖ్యమైన సేవా కార్యక్రమాలను చేపట్టాం అని తమను కలిసిన విలేకరులకు వెల్లడించారు. భారత సైన్యానికి రూ.10,00,000 (పది లక్షలు) విరాళం – దేశ రక్షణలో నిలిచే మన జవాన్లకు గౌరవార్థం. బెంగళూరులోని బన్నర్‌గట్ట జూలో ఐదు జంతువులను

మిగతా 4 లో...

ఉపాధిహామీ వేతనాల కోసం శ్రామికుల ఎదురుచూపు...!

- జూన్ నుండి చెల్లించని వేతనాలు - నిధులు రాలేదని చెబుతున్న డ్వామా అధికారులు

- కుటుంబ పోషణ కోసం ఇబ్బందులు పడుతున్న శ్రామికులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలను ఆపేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి పదిహేను రోజులకు ఒక సారి వేతనాలు చెల్లించాలనే నిబంధన చట్టంలో వుంది. కానీ గత రెండు నెలల నుండి వేతనాలు చెల్లించలేదు. దీంతో కుటుంబ పోషణ కోసం శ్రామికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అనంతపురం జిల్లాలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 22,93,662 శ్రామికులు జూన్, జూలై నెలల్లో ఉపాధిహామీ పనులు చేశారు. అందులో అనంతపురం మండలంలో 46779 మంది, ఆత్మకూరులో 95354, బెళుగుప్పలో 28812 బొమ్మనహాల్‌లో 62503, బ్రహ్మసముద్రంలో 80972, బుక్కరాయసముద్రంలో 121632, డి.హీరేహాల్‌లో29789 , గార్లదిన్నెలో 74659 గుత్తిలో 99019, గుమ్మగట్టలో 110375, గుంతకల్లులో 85808 కళ్యాణదుర్గంలో 40187, కంబదూరులో 51886, కణేకల్లులో 38885, కూడేరులో 27109, కుందుర్పిలో 71115, నార్పలలో 111821, పామిడిలో 98872, పెద్దపప్పూరులో 54261, పెద్దవడగూరులో 133054, పుట్లూరులో 97020, రాప్తాడులో 95007, రాయదుర్గంలో 77435, శెట్టూరులో 60873, శింగనమలలో 112232, తాడిపత్రిలో 63545, ఉరవకొండలో 50321, వజ్రకరూరులో 69149, విడపనకల్లులో 33089 యాడికిలో 61647, యల్లనూరులో 110343 మంది మొత్తం 22,93,662 మంది శ్రామికులున్నారు. ప్రతి రోజు జాబ్ కార్డు ఉన్న శ్రామికులకు ఫీల్డ్ అసిసె ంట్లు మస్టర్లు ఇచ్చి పనులు చూపించి హాజరు వేస్తారు. శ్రామికులు చేసిన పనులను టెక్నికల్ అసిస్టెట్లు (టిఏ) కొలతలు వేసి 15 రోజులకు ఒక సారి వేతనాలు చెల్లించడానికి ఆయా మండల ఏపీవో ద్వారా ఎంపీడీవోకు ప్రతిపాదనలు పంపిస్తారు. అప్పుడు ఎంపీడీవో శ్రామికుల వారి ఖాతాల్లో వేతనాలు జమ చేస్తారు. వచ్చిన వేతనాలతో శ్రామికులు కుటుంబాన్ని పోషించుకుంటూ సొంత గ్రామంలోనే నివాసం ఉంటున్నారు. అయితే జూన్, జూలై రెండు నెలల నుండి నేటి వరకు శ్రామికులకు వేతనాలు చెల్లించడం లేదు. దీంతో కూలీలు కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారులు తెలియడంతో రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా వారం లేదా పది రోజుల్లో శ్రామికులకు వేతనాలు చెల్లిస్తామని చెబుతూ కాలయాపన చేస్తున్నారని శ్రామికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైన తమకు చెల్లించాల్సిన వేతనాలను తమ ఖాతాల్లో జమ చేయాలని శ్రామికులు కోరుతున్నారు. ఈ సమస్య ఒక్క అనంతపురం జిల్లాలోనే కాదు...రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే..

రెండు నెలలుగా వేతనాలు రాలేదన్నది వాస్తవమే
డ్వామా పీడీ సలీంబాషా

జిల్లాలోలో జూన్, జూలై నెలలో 22,93,662 మంది శ్రామికులు ఉపాధిహామీ పనులు చేశారు. రెండు నెలల నుండి నేటి వరకు వేతనాలు చెల్లించలేదన్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. వారం లేదా పది రోజుల్లో నిధులు మంజూరు అవుతాయి. ఆ తర్వాత వెంటనే శ్రామికులకు వేతనాలు చెల్లిస్తాం.

అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చేతన్, ఎమ్మెల్యే పరిటాల సునీత

లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ చేతన్, ఎమ్మెల్యే సునీత

కనగానపల్లి ఆగస్ట్ 2 ప్రభాతవార్త

మండలకేంద్రంలో శనివారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 20252026 కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎన్.చేతన్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాలకు చెందిన 52వేల రైతుకుటుంబాలకు, 37కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే, కలెక్టర్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేరుస్తున్నారన్నారు. ఇందులో అత్యంత కీలకమైన అన్నదాత సుఖీభవ మొదటి విడత కింద రైతులకు 7వేల రూపాయలు అందించారన్నారు. రెండవ విడుత 7వేలు, 3వ విడుత 6వేలు రైతులకు అందుతుందన్నారు. ఇంకా కొంత మందికి ఈ పథకం రాకపోతే.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. కొన్ని సాంకేతిక కారణాలతో జరిగి ఉంటుందని దీనిని కూడా త్వరలో పరిష్కరిస్తామన్నారు. 2014కు ముందు రాప్తాడు నియోజకవర్గం ఒక ఏడారిని తలపించే విధంగా ఉండేదన్నారు. ఇక్కడ నీరు లేక పంటలు పండక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయేవారన్నారు. కానీ హంద్రీనీవా నీరు అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన దేవుడు చంద్రబాబు అన్నారు. కానీ హంద్రీనీవా ప్రాజెక్టు వలన రామగిరి ప్రాంతానికి పెద్దగా ఉపయోగం లేదని.. అందుకే పేరూరు జలాశయానికి నీరందించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో 803కోట్ల అంచనాలతో, 565కోట్లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మాపై నమ్మకంతో 2016లో రైతులు భూములు ఇచ్చారన్నారు. కానీ నేటికీ చాలా మంది రైతులకు పరిహారం ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు నేటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామని చెప్పామని.. అది కూడా త్వరగా అమలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకతీతంగా డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేస్తున్నట్టు చెప్పారు. డ్రిప్ సబ్సిడీతో ఒకసారి మంజూరైతే 7సంవత్సరాల వరకు మళ్లీ తీసుకునే అవకాశం ఉండదని.. ఆ పరిమితి 3లేక 4సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. ఎన్ఆర్ఈజీఎస్ ప్లాంటేషన్ అదనంగా ఇంకో 2వేల ఎకరాలకు అనుమతి ఇవ్వాలన్నారు. గోకులం షెడ్లు మరో 2వందలు మంజూరు చేయాలని, రీసర్వేలో జాయింట్ ఎల్.పి.ఎం సమస్యలతో పథకాలు పర్తించక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. మండల కేంద్రానికి చెందిన ఒ రైతు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞత తెలియజేస్తూ ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. తన అరటి తోటలో చంద్రబాబు చిత్రపటానికి నవధాన్యాలతో అభిషేకం చేసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి దాదులూరు సమీపంలో గత టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన గోరు చిక్కుడు పరిశ్రమ భవనాల్ని పరిశీలించారు. మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో 5కోట్ల నిధులతో గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టగా.. ఇంకా అవి అసంపూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ కు వివరించారు. దీనిని వ్యవసాయ, మార్కెటింగ్ లేక ఇతర అవసరాలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆమె కలెక్టర్ ను కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, ధర్మవరం ఏ డి ఏ లక్ష్మానాయక్, తహసిల్దార్ జీవి ప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, అధికారులు,టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

- ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

పిఎం కిసాన్ చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కదిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంకు సంబంధించి అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్-2025-26 మొదటి విడత కార్యక్రమాన్ని పట్టణంలోని వ్యవసాయ పరిశోధన స్థానంలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే రైతులకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. రైతులంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక అభిమానమని, రాష్ట్రం విడిపోయిన తర్వాత రైతులకు వ్యవసాయ రంగంలో ప్రత్యేక బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందన ఆనరు. రైతులకు మొట్టమొదటి సారిగా రైతు రథం కింద ట్రాక్టర్లను మంజూరు చేసింది చంద్రబాబే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జిల్లాకు చెందిన వ్యవసాయ శాఖ మంత్రిగా రఘువీరారెడ్డి ఉన్న సమయంలో ఎరువుల కోసం రైతులు క్యూలో నిలబడి పోలీసులతో లాఠీ దెబ్బలు తిన్న సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి కరెంటు ఎప్పుడు వస్తుందో అని పొలం గట్ల మీద రైతులు నిద్రపోయిన రోజులు ఉన్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు నిరంతరం 7 గంటల విద్యుత్ ఇచ్చారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా రైతుల గురించి ఆలోచించిన ప్రభుత్వాలు లేవని, తెలుగుదేశం ప్రభుత్వంతోనే రైతులకు అన్ని విధ్ధాలా అభివృద్ధి జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనకుండా రైతులకు ఇబ్బంది పెడితే కూటమి ప్రభుత్వం 24 గంటల్లోనే ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. పోలవరం నిర్మాణం అవ్వడానికి సమయం పడుతుందని, డెల్టా ప్రాంత రైతులు ఇబ్బంది పడకుండా పట్టి సీమను నిర్మించే డెల్టా ప్రాంత రైతులకు మూడు పంటలు సాగు చేసుకునేలా చంద్రబాబు ఆదుకున్నారన్నారు. టీడీపీ హయాంలో పోలవరం 75శాతం పూర్తి అయితే వైసిపి ఐదేళ్ల కాలంలో 3 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని 2027 కల్లా పూర్తి చేస్తామన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి దిశలో పరుగులు పెడుతుందన్న ఆలోచనతోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారాన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ రెండు పథకాలు కలిపి రైతుల ఖాతాల్లో రూ.7వేలు ఇస్తున్నామన్నారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా 44,981 మంది రైతులకు రూ.30.63కోట్లు రైతుల ఖాతాల్లో జమా అవుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని రాష్ట్రం ఆర్థిక నష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం, డిఎస్సీ ద్వారా 16వేల పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. కదిరి నియోజకవర్గంలో ప్రతి చెరువుకు హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని నింపామన్నారు. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన తలుపుల మండలానికి హంద్రీనీవా కాలువ పెండింగ్

02ATP27_02ATP27.qxd 02-08-2025 PM 10:24 Page 1

భక్తుల నోట మారు మోగిన ఆంజనేయ నామస్మరణం

డి.హిరెహాళ్ ఆగస్టు 2 ప్రభాతవార్త

స్వామివారి దర్శనంకు బారులు తీరిన భక్తులు

జై రామదూత అంజనీపుత్ర వీరాంజనేయ మము కాపాడుము అంటూ భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారు మోగింది. శనివారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో రెండవ శ్రావణ శనివారం ను పురస్కరించుకొని భక్తులు మూలవిరాట్ ఆంజనేయస్వామి దర్శనార్థమై తరలివచ్చి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. రెండవ శ్రావణ శనివారం రోజున ఆలయ అర్చకులు రామాంజనేయులు, పవన్ కుమార్ ల ఆధ్వర్యంలో మూలవిరాట్ ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారి కి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాభిషేకం, ఆకు పూజ, బంగారు కలశాలంకరణ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, పవమానహోమం, మన్యాశుద్ధహోమం, కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ, కొప్పళ తదితర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి సేవలో తరించారు. దర్శనార్థమై వచ్చిన భక్తులకు ఆలయ ఈవోనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, ఎంపీటీసీ గంగాధర, స్వామివారి భక్తమండలి సభ్యులుసౌకర్యాలు కల్పించారు. భక్తులకు ఎలాంటిఅసౌకర్యాలు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ గంగన్న, పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

పిడీఎస్‌యూ ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్

పోస్టర్లను విడుదల చేస్తున్న పిడిఎస్‌యూ నాయకులు

కనేకల్లు ఆగస్టు 02 ప్రభాతవార్త

ఆగస్టు 4,5,6 తేదీలలో నంద్యాల నగరంలో జరుగు పీడీఎస్‌యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కణేకల్ డివిజన్ పీడీ ఎస్ యూ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్లను విడుదల చెర్పు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల నగరంలో జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతి నిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19,20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాదయాత్రలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు నారాలోకేష్ తక్షణమే అమలు చేయాలనిఅన్నారు. పీజీవిద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరంచేసే జీవోనెంబర్ 77ను ఎప్పుడు రద్దుచేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, నాయకులు హరి కృష్ణ, సురేష్, మహీంద్రా, పవన్, అశోక్ పాల్గొన్నారు,

పోలీసు శాఖలో ఉత్తీర్ణత సాధించిన రైతు బిడ్డలు

బ్రహ్మ సముద్రం ఆగస్టు 02 ప్రభాతవార్త

శ్రీనివాసులు, మహేంద్ర

మండల పరిధిలోని బైరనముద్రం. నందు శ్రీనివాసులు రత్నమ్మ లకువారుడగా మహేంద్ర నిన్నటి పోలీస్ పలితాలయం దు105 వ ర్యాంక్ సాధించి ఉద్యోగం సంపాదించి నందుకు మహేంద్ర తల్లితండ్రులు మరియు గ్రామస్తులు. సంతోషం వ్యక్త పరుస్తూ అభినందనలు తెలియ చేశారు. అదేవిధంగా ముప్పల కుంట గ్రామానికి చెందిన గుడిపల్లి. శివానంద కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికవడంతో తల్లి కుటుంబసభ్యులు గ్రామస్తులు సంతోషం వ్యక్త పరుస్తూ. అభినందనలు తెలియ చేశారు.

ఆడపిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించిన గుండి గానిపల్లి టీచర్

ఉపాధ్యాయునిపై తల్లిదండ్రులు ఫిర్యాదు

బ్రహ్మసముద్రం ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలం పరిధిలోని గుండి గాని పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు టీచర్గా పని చేస్తున్న వేమనారాయణ ఇటీవల బదిలీపై గుండుగానిపల్లి హైస్కూల్‌కు బదిలీపై వచ్చిన వేమనారాయణ విద్యార్థినిలతో ప్రవర్తించడంతో పలుమార్లు హెడ్మాస్టర్ సుభాషిని హెచ్చరించిన తీరు మార్చుకోకుండా విద్యార్థినిలతో అసభ్యకరంగా చేతులు వేయడం బ్యాడ్ టచ్‌తో విసగిస్తున్న ఉపాధ్యాయునిపై విద్యార్థుల తల్లిదండ్రులు హెడ్మాస్టర్‌కు ఫిర్యాదు చేయగా ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని నివేదిక పంపినట్టు ప్రధానోపాధ్యాయులు ఉన్నతాధికారులకు పంపించినట్లు హెడ్మాస్టర్ సుభాషిని తెలిపారు.

లక్ష్మీనారాయణ స్వామి అలంకరణలో శ్రీవారు

హిందూపురం టౌన్ ఆగస్టు 02 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ పేటా వెంకటరమణ స్వామి ఆలయంలో శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా స్వామివారు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం, ఆకుపూజ, నిర్వహించిన అనంతరం ఘనంగా ప్రకారోత్సవం నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం, మహా మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భగీరథి నవీన్ భక్తులు పాల్గొన్నారు.

21,827 మందికి రూ. 14.80 కోట్లు

మెగా చెక్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

హిందూపురం ఆగస్టు 2 ప్రభాతవార్త

అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల కింద హిందూపురం నియోజకవర్గంలోని రైతులకు 21,827 మంది రైతులకు రూ. 14.80 కోట్లు మంజూరు అయింది. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో చెక్కుల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థరెడ్డి, ఎంపీ పార్థసారథి, జిల్లా టిడిపి అధ్యక్షులు అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, పట్టణ టిడిపి అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, పట్టణ బిజెపి అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి మండలాల పార్టీ కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిని తరిమివేద్దాం- టీబీ అధికారి అశోక్

కనేకల్లు, ఆగస్టు 02 ప్రభాతవార్త

క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మనమందరము కలిసి క్షయ వ్యాధిని తరిమి వేయాలని ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పిస్తే క్షయ వ్యాధిని అంత మొందించ వచ్చు అని టీబీ సూపర్వైజర్ అశోక్ తెలిపారు, కనేకల్ మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో క్షయ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా టీబీ సూపర్వైజర్ అశోక్ మాట్లాడుతూ ట్యూబర్ క్యూలో సిన్ క్రిముల వల్ల వ్యాధి వ్యాపించే అవకాశం ఉందన్నారు, సాధారణ వ్యక్తులు కన్నా హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఈ వ్యాధి ద్వారా పడుతున్నారని వ్యాధి సోకనవారు వెంటనే చికిత్స తీసుకోవాలని తెలిపారు, సకాలంలో వెంటనే చికిత్స తీసుకోవాలని సాధారణ మందులకు లొంగని మొండి వ్యాధిగా మారుతుందన్నారు, క్షయ వ్యాధి లక్షణాలు దీర్ఘకాలంగా దగ్గు రావడం, బరువు తగ్గడం ,ఆకలి లేకపోవడం, అలసట శ్వాస ఆడక పోవడం ,రాత్రిపూట చెమటలు పట్టడం లాంటివి ఉంటే డాక్టర్లు సంప్రదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో టిబి సూపర్ వైజర్ అశోక్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పీఎం కిషన్ నిధుల విడుదలపై బిజెపీ నాయకులు హర్షం

కంబదూరు, ఆగస్టు 02, ప్రభాతవార్త

మీడియాతో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే ఆశయంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎం కిసాన్ పథకం కింద శనివారం 20వ విడత నిధులు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా కంబదూరు బిజేపి నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి హర్షం వ్యక్తం చేశారు. మండల కన్వీనర్ రాము మాట్లాడుతూ కంబదూరు మండలంలో 9641 మంది రైతులకు పిఎం కిసాన్ పథకంలో భాగంగా 1. 93 కోట్ల రూపాయలు, అన్నదాత సుఖీభవ కింద 4.82 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమాయ్యాయని మీడియాకు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదికి, సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మండల కన్వీనర్ గోపాల్,మండల కిసాన్ మోర్చ నాగరాజు, మారెప్ప తదితర రైతులు పాల్గొన్నారు.

అభాగ్య మహిళల అండ కోసమే...స్పాజ్ పెన్షన్లు

-మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో...203 కొత్త పింఛన్లు

పంపిణీ -నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో...500 మందికి భోజనవసతి

గోరంట్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండల కన్వీనర్ చేతుల మీదుగా పింఛన్ల పంపిణీ చేస్తున్న దృశ్యం

అభాగ్యుల జీవితాలకు ఆర్థికంగా జీవనాధారం కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం నూతనంగా 203 పింఛన్లను మంజూరు చేసిందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మండల ఎంపిడిఓ నరేంద్రకుమార్ తెలిపారు. భర్త మరణానంతరం ఆ పెన్షన్‌ను భార్యకు మంజూరు చేయడంలో భాగంగా నూతనంగా గోరంట్ల మండలానికి 203 మంజూరైన నేపథ్యంలో పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, ఎంపిడిఓ నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ మండల కన్వీనర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచు నరేష్, ఉత్తమరెడ్డి, సుబ్బారెడ్డి, నిడిమామిడప్ప, ఇఒ దేవదానం, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, జనసేన జిల్లా కార్యదర్శి సురేష్, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, పంచాయతీ ఇఒ సుబ్రమణ్యం, జయరాం, ఆగిసం నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, బెల్లాలచెరువు చంద్ర, నాగేనాయక్, డైరెక్టర్ నబిరసూల్ తదితరులు ఈ పెన్షన్లపంపిణీ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బాలకృష్ణచౌదరి మాట్లాడుతూ భర్త మరణానంతరం ఆ పింఛన్‌ను అదే కుటుంబంలో అతని భార్యకు మంజూరు చేయడం అభినందనీయమని ప్రతి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా వుంటుందని ఆయన పేర్కొన్నారు.

500 మందికి నిమ్మల శ్రీధర్ భోజనసౌకర్యం : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమ సమావేశం సందర్భంగా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నిమ్మల శ్రీధర్ తన సొంత ఖర్చులతో దాదాపు 500 మందికి భోజన సౌకర్యం కల్పించడం అభినంద నీయం. ఈ కార్యక్రమంలో కక్కల రఘునాథరెడ్డి, పనుపు లేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, మరెడ్డిపల్లి నరసింహులు, కురవ మల్లికార్జున, సర్పంచు రమాదేవి, మాజీ సర్పంచు రవినాయక్, సింగిరెడ్డిపల్లి శ్రీనివాసులు, మహేంద్ర, రుద్రప్రకాష్, బొబ్బిలి రాము, వాల్మీకి సోమశేఖర్, కిషోర్ రాయల్, పాల్గొన్నారు.

భోజనం పంపిణీ కార్యక్రమంలో టిడిపి నేత నిమ్మల శ్రీధర్ ←

కొడికొండ చెక్‌పోస్ట్‌లో టీ స్టాల్‌లో చోరీ

చిలమత్తూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

చోరీ జరిగిన టీ స్టాల్

షట్టర్ పగలగొట్టి 30 వేల నగదు, 7 వేలు విలువ చేసే వస్తువులు చోరీ చేసిన ఘటన మండలంలోని కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలోని ఆర్చ్ పక్కన వున్న టీ స్టాల్‌లో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మంజులమ్మ అనే మహిళ టీ దుకాణం నడుపుతూ తన ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటోంది. కారులో వచ్చిన దుండగులు రాత్రి సమయంలో మెడికల్ షాపును టార్గెట్ చేసేందుకు వచ్చారు. కానీ అది తెరుచుకోకపోవడంతో పక్కనే వున్న టీ స్టాల్‌పై కన్నేశారు. షట్టర్ పగలగొట్టి లోపలికి చొరబడిన వారు మంజులమ్మ దాచిన 30 వేల రూపాయల నగదుతో పాటు 7 వేల రూపాయల విలువ చేసే సిగరెట్లు, తదితర విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. పిల్లల చదువుల కోసం చీటీ ద్వారా తెచ్చిన డబ్బులు పోవడంతో ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

కంచిసముద్రంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

-ఇంటింటా బాబు మోసాలను ఎండగడతాం

-వైకాపా నియోజకవర్గ నేత వేణురెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న వేణురెడ్డి

లేపాక్షి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని కంచిసముద్రం, నాయనపల్లి గ్రామాల్లో కన్వీనర్ నిసార్‌అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నియోజకవర్గ నేత వేణురెడ్డి, వైస్ ఎంపిపి ఆంజనరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బాబు చేసిన మోసాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటా పంచి పెడుతూ పలు విషయాలను ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అధికారం కోసం ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం 100 శాతం పథకాలను ప్రజలకు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులపై కక్ష సాధింపు ధోరణితో వుందని అది మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ

లేపాక్షి, ఆగస్టు 2 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని చోళనముద్రం, మానేపల్లి గ్రామాల్లో శనివారం తల్లిపాల వారోత్సవాలపై అంగన్‌వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వరలక్ష్మి, సూపర్‌వైజర్ జయమ్మలు మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. అంగన్‌వాడి కేంద్రంలో ఇస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లి బిడ్డకు ఆరు మాసాల వరకు తల్లిపాలను ఇవ్వాలని సూచించారు. గర్భవతిగా వున్నప్పుడు పౌష్టికాహారం తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు శ్యామలమ్మ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

-మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేయడంలో దిట్ట అని ఆయన గిన్నిస్ బుక్‌లో స్థానం పొందుతారని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తీవ్రస్థాయిలో ఘాటుగా విమర్శించారు. స్థానిక కెయం ఫంక్షన్‌హాల్‌లో శనివారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అన్న వైకాపా పార్టీ కార్యక్రమం మేరకు కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన ఏడాది కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారని వాటి అతీగతి లేదని విమర్శించారు. చంద్రబాబు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకమని ఆయన ఆరోపించారు. కొందరు ప్రజాప్రతినిధులు కేవలం తమ దందాలను నడుపుకుంటూ ప్రశ్నించిన వారిని రైలు పట్టాలుపై పడుకో పెడతామని హెచ్చరిస్తున్నారని ఆయన విమర్శించారు. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 1500, 50 ఏళ్ళు నిండిన వారికి పెన్షన్ ఇలా తప్పుడు హామీలు ఇచ్చిన చంద్రబాబును రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే తగు బుద్ధి చెబుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి, పార్టీ కన్వీనర్లు మధుసూదన్‌రెడ్డి, గంగరాజు, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ వరలక్ష్మియాదవ్, వైస్ ఎంపిపి నాగేశ్వరి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపిపి మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు గురుప్రసాద్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, సివి రంగారెడ్డి, డాక్టర్ శాంతిప్రియ, బేడల వెంకటరాముడు, దస్తగిరి, రమేష్‌రెడ్డి, మహమ్మద్‌షఫీ, కౌన్సిలర్లు వరదరాజులు, రమణ,శివ,ఫారూఖ్,హసీనా,పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన కంబదూరు మండలానికి చెందిన యువకుడు

కంబదూరు ఆగస్టు 02, ప్రభాతవార్త

కురుబ ప్రభాకర్

కంబదూరు మండలం పాత ఐపార్స్ పల్లి గ్రామంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన కురుబప్రభాకర్ అనేయువకుడు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కొద్ది రోజుల క్రితం విడుదలైన కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో 139 మార్కులతో ప్రభాకర్ జిల్లాస్థాయిలో 67వ ర్యాంక్ సాధించి సివిల్‌కానిస్టేబుల్ ఉద్యోగం పొందాడు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా తనవంతు కృషిచేస్తానని మీడియాకు తెలిపారు. కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు, స్నేహితులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

7న లక్ష్మినరసింహస్వామి ఆలయంలో బహిరంగ వేలాలు

-మారిన నిబంధనలు, సీల్డు టెండర్ దాఖలుకు అవకాశం

-ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో 7వ తేదీన గురువారం ఉదయం 10 గంటల నుండి తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు, టెంకాయలు విక్రయించుకొను హక్కు, కొబ్బరి చిప్పలు ప్రోగుచేసుకొను హక్కు, పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు, కలగలుపు బియ్యం బేడలు అమ్ముకునే హక్కు, ప్రోగు చేసిన తలనీలాలు అమ్మకానికి బహిరంగ వేలాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తలనీలాలు, టెంకాయలు, కొబ్బరి చిప్పలు, పాత్ర సామానుల హక్కు వేలాల్లో పాల్గొనదలచినవారు ఒక లక్ష రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, కలగలుపు బియ్యం బేడలు అమ్ముకొను హక్కు, ప్రోగుచేసిన తలనీలాలు కొనగోలు వేలంలో పాల్గొనదలచినవారు 10వేల రూపాయలు చొప్పున డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుల దరావత్తులను మాత్రమే పాట మెత్తానికి జమ చేసుకొని మిగిలిన దరావత్తు మెత్తాలను వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారుడు పాట మొత్తంలో డిపాజిట్ కాకుండా 1/2వ వంతు వెంటనే చెల్లించి రశీదు పొందాల్సి ఉంటుందని మిగిలిన మొత్తాన్ని 3 నెలల్లోపు చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలం పాటలో ఏ గ్రామానికి చెందినవారైనా పాల్గొనవచ్చని, ఆలయానికి బకాయిలు ఉన్నవారు, ఇతర లావాదేవీలు కల్గినవారు పాల్గొనరాదన్నారు. సీల్డు టెండర్ ద్వారా వేలంలో పాల్గొనదలచినవారు టెండరు దరఖాస్తును 1,000 రూపాయలు చెల్లించి అర్జీను 6వ తేదీ ఉదయం 10 గంటలకు కార్యనిర్వహణ అధికారికి అందించాల్సి ఉంటుందన్నారు. సదరు టెండర్‌దారులకు అదేరోజు ఉదయం 11 గంటలకు దరఖాస్తులు అందజేయబడుతాయని టెండరుదారులు నిర్ణయించిన డిపాజిట్ మొత్తానికి సంబంధించి డీడీను ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లక్ష్మినరసింహస్వామి టెంపుల్ పెన్నహోబిలం ఉరవకొండ మండలం పేరిటి తీసుకొని అదేరోజు సాయం త్రం 4 గంటలలోపు దేవస్థానం కార్యాలయంలో సీల్డు టెండర్‌ను సమర్పించాల్సి ఉంటుందన్నారు. టెండర్లు సమర్పించిన వారు 7న జరిగే బహిరంగ వేలంకు హాజరుకావాలని ఈవో సాకే రమేష్‌బాబు వివరించారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రైతుల ఖాతాలో జమ

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర

గుమ్మఘట్ట, ఆగస్టు 2 ప్రభాతవార్త

రాయదుర్గం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకంలో భాగంగా రైతులకు తొలి విడత వ్యవసాయ పెట్టుబడి సహాయాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని రాయదుర్గం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మిద్దింటి ధానవేంద్ర ప్రభాత వార్త తో అన్నారు రాయదుర్గం నియోజకవర్గంలోని 42533 మంది రైతులకు పిఎం కిసాన్ క్ర

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : ఆర్‌డిఓ కేశవనాయుడు

యువతను ఉద్దేశించి సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కేశవ నాయుడు

అనంతపురం వైద్యం ఆగస్టు 2 ప్రభాతవార్త

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అనంతపురం ఆర్ డి ఓ కేశవ నాయుడు అన్నారుయువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, నిగమా ఫౌండేషన్ మరియు ప్రగతి పథం యూత్ అసోసియేషన్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కృష్ణదేవరాయ మీటింగ్ హాల్ లో యువత కు నషా ముక్త భారత్ ఫర్ వికసిత భారత్ ప్రాజెక్ట్ పరివర్తన్ అనే కార్యక్రమం పై యువతకు అవ గాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ మరియు ఆర్.డీ.ఓ కేశవ నాయుడు, నిగమా ఫౌండేషన్ సహా వ్యవస్థాపకురాలు వసుంధర, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపకులు వి. మంజుల వెంకటేష్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ సుంకర రమేష్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, కాత్యాయని హాస్పిటల్ ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా. గరుగు బాలాజీలు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో యువత అందరూ మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ కు బానిస అయ్యి బంగారం లాంటి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అని పేర్కొన్నారు. అలాగే యువత ప్రతి చిన్న విషయాలకు మానసిక ,శారీరక ఒత్తిడికి లోనై చిన్న చిన్న వయసులోనే ఆత్మహత్యలను చేసుకుంటారు అని పేర్కొన్నారు. ఇందులో బాగంగా నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యా సంస్థల యందు ప్రాజెక్ట్ పరివర్తన మార్పు కోసం పిలుపు అనే నినాదంతో యువతకు నషాముక్త భారత్ పై అనగా మాదక ద్రవ్యాల నివారణ, మొబైల్ ఫోన్, ఇంట ర్నెట్ వాడకం పై యువతకు విస్తృతంగా అవగాహన కల్పిస్తారు అని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ ఫర్ వికసిత భారత్ ప్రాజెక్ట్ పరి వర్తన యొక్క కర పత్రాలను ఆవిష్కరించి. అలాగే ఉత్తమ. సేవలు అందించిన స్వచంధ సంస్థలకు నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాప్ టాప్ లను అందిం చారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న యువతీ యువకులకు కేంద్ర ప్రభుత్వం చే జారి చేసిన ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో నిగమా ఫౌండేషన్ సభ్యులు భరణి రాము, పవన్ ఆచారి , రామకృష్ణ మరియు ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు అంబరీష్, నాగేంద్ర, మహేంద్ర ధోని , కార్తీక్, ప్రవీణ్ నాయక్, మరియు సాయి బాబా కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.

రాచానపల్లిలో జనరేటర్, పాలకేన్లు దొంగలించిన దొంగలు అరెస్ట్

- రూ.10 లక్షలు విలువచేసే ఒక జనరేటర్ 70 అల్యూమినియం పాల క్యాన్లు స్వాధీనం - ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన రూరల్ పోలీసులు

అనంతపురం రూరల్, అగస్ట్ 02 ప్రభాతవార్త

మూత పడ్డ భవనాలను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్ప డే ముగ్గురు దొంగలను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు.జల్సాలకు వెళ్ళి అప్పులపాలై దొంగలుగా అవతారమెత్తి పోలీసులకు చిక్కిన దొంగలు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి అరెస్టు అయినా నిందితుల వివరాలను సి.ఐ ఎన్.శేఖర్ తెలియజేశారు. చిక్కులురు షేక్షావలి(31), రంగస్వామి నగర్, అనంతపురము, గోవిందు సింహాద్రి (22), పాత మొలకల చెరువు, మొలకలచెరువు మండలము, అన్నమయ్య జిల్లా, సి.మనోహర్(35), డి ఆర్ కాలనీ, హిందూపూర్ టౌన్. వీరి నుండి కిర్లోస్కర్ కంపెనీ 25 కె వి ఏ జెనరేటర్, 70 అల్యూమినియం పాల క్యాన్లు స్వాధీనం చేసుకున్నారు.

నేపథ్యం : ప్రస్తుతం అరెస్టయిన ముగ్గురిలో చిక్కులురు షేక్షావలి తపోవనం లో డీజే మరియు లైటింగ్ షాపు పెట్టుకొనిజీవనంసాగిస్తున్నాడు. మిగతా ఇద్దరు నిందితులు రాచానపల్లి మరియుకొర్రపాడు గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాల కేంద్రాలలో సూపర్ వైజర్స్ గాపనిచేసినఅనుభవం ఉన్నవారని,వీరు ముగ్గురు స్నేహితులు.ప్రస్తుతం రెండు పాల కేంద్రములు మూత పడడంతో వారికి పనిలేక అప్పులు చేసుకొని ఆర్థిక ఇబ్బదులతో డీజే మరియు లైటింగ్ షాపు పెట్టుకున్న షేక్షావలి కి జనరేటర్ అవసరం ఉండడం వలన, అందరూ కలసి రాచానపల్లి లో మూత పడిన పాల కేంద్రం లో గల జనరేటర్ మరియు అందులోని అల్యూమినియం పాల క్యాన్లు దొంగలించాలని నిర్ణయించుకొని జూన్14వ తేదీ రాత్రి రెండు వాహనాలలో వెళ్ళి బీఎంసీ బిల్డింగు తాళాలు పగులగొట్టి ఒక

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ శేఖర్

జనరేటర్ మరియు 70 అల్యూమినియం పాల క్యాన్లు దొంగల్నిచారు. అరెస్టు ఇలా జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉత్తర్వుల మేరకు అనంతపురము రూరల్ ఎస్ డి పి ఓ వెంకటేశులు పర్యవేక్షణలో, అనంతపురము రూరల్ సి ఐ .శేఖర్ కి రాబడిన సమాచారము మేరకు యస్ఐ రాంబాబు, సిబ్బందితో కలసి తపోవనం దగ్గర ఉన్న పెట్రోలు బంకు వద్ద ఉన్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి సుమారు 10 లక్షల విలువ గల ఒక జనరేటర్, 70 పాల క్యాన్లు మరియు నేరానికి ఉపయోగించిన రెండు వాహనాలను స్వాధీనము చేసు కున్నారు. రూరల్ లోని రాచాన పల్లిలో గల ప్రభుత్వ పాల కేంద్రం నందు భారీ చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను చాకచక్యంగా పట్టుకుని కేసును ఛేదించిన అనంతపురము రూరల్ సి.ఐ శేఖర్, యస్.ఐ,రాంబాబు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో స్వర్గీయ బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు

బళ్లారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించిన ఎస్పీ

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 2 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం స్వర్గీయ శ్రీ బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏ.ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడారు. తెలుగు నాటక రంగానికి కొత్త ఒరవడిని తీసుకువచ్చిన ప్రఖ్యాత సాహితీవేత్త, నాటక కళాకారుడు, కవి శ్రీ బాళ్లారి రాఘవ . తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి. 1878లో కృష్ణా జిల్లా గుడివాడలో జన్మించిన రాఘవ , చిన్ననాటి నుంచే నాటకాల పట్ల ఆసక్తి చూపారు. ఆయన రచించిన ప్రముఖ నాటకాలు "రఘునందన", "హరిశ్చంద్ర", "ద్రౌపది" వంటి క్లాసిక్ నాటకాలు నాట్యరంగంలో చరిత్రాత్మక స్థానం సంపాదించుకున్నాయి. బళ్లారి రాఘవ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం పలు పురస్కారాలు ప్రదానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీతో పాటు ఆర్ ఐ లు పవన్ కుమార్, బాబు, ఆర్ ఎస్ ఐ లు మగ్బుల్, రమేష్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

ఒడిస్సా నుండీ బెంగుళూరుకు అక్రమంగా తీసుకెళ్తున్న

219 గంజాయి చాక్లెట్లు పట్టివేత

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 2 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు అనంతపురం జిల్లాలో ప్రత్యేక గంజాయి చెకింగ్ నిర్వహిం చారు. ఈ తనిఖీల్లో ఈగల్ సెల్, అనంతపురం 3 టౌన్ పోలీస్, జిఆర్పి గవర్నమెంట్ రైల్వే పోలీస్ బృందాలు సంగీతంగా కలసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు అనంతపురం నుండి ధర్మవరం వెళ్ళే 18463 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు లో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే ప్రయాణికుడి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి మరియు గంజాయి పదార్థం కలిగిన చాక్లెట్లు రైల్వే పోలీసులకు అప్పగించబడినవి. ప్రస్తుతం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మరింత దర్యాప్తు జరుపుతున్నారు. గంజాయి వంటివి మానసిక ఆరోగ్యానికి హానికరమైనవిగా ఉండటంతో, వాటి వినియోగాన్ని, రవాణాను నిరోధించేందుకు ఈగిల్ సెల్ నిరంతరం చర్యలు తీసుకుంటోంది. ప్రజలు కూడా ఇలాంటి నేరాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్ చూపుతున్న పోలీసులు

మొదటి శ్రావణ శనివారం పుట్టకు పాలు పోసి పూజించిన మహిళలు

కూడేరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న నాగుల పుట్టకు శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో పుట్టకు పూజ చేసి పుట్టలోకి పాలపోసి శ్రీ పార్వతీ పరమేశ్వరులను భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షతో నాగుల చవితి పండుగను ఘనంగా మహిళలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కొర్రకోడు, చోళ సముద్రం గ్రామాల మధ్యరోడ్డు మార్గంలో వెలిసియున్న గుండు నాగప్ప స్వామి విశేష పూజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దేవత కళాల పుష్పాలతో అభిషేకాలతో గుండనాగప్ప స్వామిని దర్శించుకుని పాలు పోయడం జరిగినది. శ్రావణమాసం శనివారం ప్రశ్నించుకొని మండల వ్యాప్తంగా మహిళలు విశేష పూజలు చేపట్టారు.

పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

స్వచ్ఛతే సంకల్పం

ఎంపిడిఓ మరియు డిప్యూటి ఎంపిడిఓలకు శిక్షణ
జిల్లా పంచాయతీ అధికారి టి నాగరాజు నాయుడు

ఎంపీడీవో , డిప్యూటీ ఎంపీడీవో సమావేశంలో శిక్షణ తరగతులు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 2 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో శనివారం ప్రభాతవార్తతో అనేక అంశాలను వెల్లడించారు. అదేవిధంగా శనివారం నార్పల మండలంలోని బొందలవాడలో గ్రామపంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి జి.శివ శంకర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి టి. నాగరాజ నాయుడు ఆధ్వర్యంలో జిల్లాలోని అందరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు అందరు డిప్యూటీ ఎంపీడీవోలు హాజరు అయ్యి గ్రామ స్వచ్ఛత పైన, ఇంటింటి చెత్త సేకరణ పైన, సేకరించిన చెత్తను "చెత్త నుండి సంపద తయారీ కేంద్రం" కు తరలించి ఏ విధంగా వర్మీ కంపోస్టు తయారు చేస్తారో శిక్షణ ఇచ్చామని చెప్పారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీ లోనీ గ్రామ ప్రజలందరూ చెత్తను వేరువేరుగా అందిస్తున్నారు మరియు చెత్త సేకరణ పై సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఆలం వెంకట నర్సా నాయుడు పాల్గొని బొందలవాడ ఊరి గ్రామ ప్రజలు మరియు మండల అధికారులు, జిల్లా అధికారుల సహాయ సహకారాలు సూచన లతో బొందలవాడ గ్రామపంచాయతీని జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు "స్థానిక శిక్షణ కేంద్రం"గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది అని గ్రామ అభివృద్ధి కి అధికారులు తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారని అందుకు పంచాయతీ అభివృద్ధిలకు పూర్తి సహకారం అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చామని జిల్లా పంచాయతీ అధికారి టి నాగరాజు నాయుడు చెప్పారు.

అహుడా లేఔట్లను తనిఖీ చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

లే ఔట్లను పరిశీలిస్తున్న శివ్‌నారాయణ్ శర్మ

కూడేరు, ఆగస్టు 02 ప్రభాతవార్త

కూడేరు మండల కేంద్రంలోని అహుడా లేఔట్ ను మరియు బ్రాహ్మణపల్లి గ్రామం వద్దనున్న అహుడా లేఔట్ ను శనివారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా అహుడా లేఔట్ లలో మౌలిక సదుపాయాల కల్పన గురించి ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. కూడేరు మండల కేంద్రంలోని అహుడా లేఔట్ చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు పూర్తి చేయాలని, లేఔట్ వద్ద ఇది అహుడా లేఔట్ అన్న శాశ్వత హోర్డింగ్ ను ఏర్పాటు చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బ్రాహ్మణపల్లి అహుడా లేఔట్ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పూర్తి స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ మహబూబ్ భాష, అహుడ ఈఈ దుష్యంత్, డిఈ రేవంత్, రీసర్వే డిటీ ప్రసాద్,మండల సర్వేయర్ అయేషా, వీఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలంను దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఆగస్టు 2 ప్రభాతవార్త

తమిళనాడులో ప్రసిద్ధి గాంచిన తిరువణమలై (అరుణాచలం) స్వామివారిని శనివారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యులు తండ్రి బండారు రవికుమార్, సాయి, బండారు లీలావతి తదితరులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

స్వామివారి సన్నిధిలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రూరల్ లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద 371 మంది రైతులకు రూ. 25 లక్షల 97 వేల రూపాయలు లబ్ధి.



అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ మెగా చెక్కును అందజేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,ఆగస్టు 02 ప్రభాతవార్త

అనంత రూరల్ మండల కేంద్రంలోని ఏనారాయణపురం గ్రామపంచాయతీ లోని సచివాలయం3లోనిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం" 2025-26 మొదటివిడతప్రారంభోత్సవం కార్యక్రమంలో జిల్లా, మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారులు నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో ఇచిన హామీలలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి దర్శి నుంచి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారన్నారు. అనంత రూరల్ మండలం లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద 371 మంది రైతులకు రూ. 25 లక్షల 97 వేల రూపాయలు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ఇందులో పీఎం కిసాన్ కింద రూ.55.13 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.137.82 కోట్లు వెరసి రూ.192.95 కోట్లను రైతుకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో మన రాష్ట్రంలో ఈ పథకం కింద పెద్దఎత్తున రైతులకు ఆర్థిక సహకారం అందించడం జరుగుతోందన్నారు. పెద్ద ఎత్తున రైతులకు మేలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఏడాదిలో మూడు విడతల్లో 14 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6 వేల రూపాయలను వెరసి మొత్తం 20 వేల లబ్ది చేకూరుస్తున్నారని తెలిపారు. రైతుల ఈకేవైసి పెండింగ్లేకుండా పూర్తికావాలన్నారు మొదటి విడత 2025 26నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. ఈ పథకానికి ముఖ్యంగా సన్నకారు మరియు చిన్న రైతులు, దేశీ కౌలురైతులు, పీఎం కిసాన్ ప్లాన్‌లో ఉన్న వారు అర్హులన్నారు.అర్హులైన రైతులకు ఈ సహాయం అందుతోందన్నారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్, పథకం కింద అనంతపురం రూరల్ మండలంలోని 371 మంది రైతులకు25లక్షల97వేలురూపాయలమెగాచెక్కునుఅధికారులు నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ టి ఎల్ సాయి టెస్టింగ్ ల్యాబ్ ఎల్ రోజా పుష్పలత, మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఫైల్ టెస్టింగ్ ల్యాబ్ ఎం గంగులప్ప ఎస్ టి ఎల్ ల్యాబ్ రూరల్ మండల ఏ ఈ ఓలుబి.మురళీకృష్ణ,మల్లికార్జున,భాగ్యశ్రీ, గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ బాబు,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆదినారాయణ, మాజీ సర్పంచ్,నాగరాజు,గంగారామ్,ఆదినారాయణ ఆదేప్ప, కేశవరెడ్డి,ఆ గ్రామాల నాయకులు టిడిపినాయకులుమండలంలోని అన్ని గ్రామాల రైతు సేవ కేంద్రం సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

సైన్స్ అధ్యాపకులకు శిక్షణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

శిక్షణనిస్తున్న అధ్యాపకులు

ఇంటర్మీడియట్ విద్యలో నూతన సంస్క రణలలో భాగంగా ఆగస్టు మాసం నుండి డిసెంబర్ మాసం వరకు సైన్స్ అధ్యాపకులైన టువంటి గణితము, భౌతిక శాస్త్రము రసాయన శాస్త్రము, జీవశాస్త్రం అధ్యా పకులకు ప్రతి శనివారం శిక్షణ కార్యక్రమంను ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికలు అనంతపురంలో ఏర్పాటు చేయడమైనది. ఈ శిక్షణలో అధ్యాపకులకు 2025-26 అకాడమిక్ ఇయర్‌లో ఇంటర్మీడియట్ బోర్డ్ తీసుకువచ్చిన నూతన సంస్కరణలో భాగంగా మొదటి సంవత్సరం విద్యార్థులకు సిలబస్‌లో మార్పు క్వశ్చన్ పేపర్లలో మార్పు ఎలక్టివ్ సబ్జెక్ట్స్, అడిషనల్ సబ్జక్ట్స్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు, ఈపిఏసెట్, జేఈఈ మెయిన్స్, నీట్ లాంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను ఏ విధంగా సన్నద్ధం చేయాలో అధ్యాపకులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ప్యాప్టో సంఘం నేతలు

రాష్ట్ర ప్యాప్టో సంఘం పిలుపుమేరకు జిల్లా ప్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక బకాయిలు చెల్లించాలని, ఉపాధ్యాయుల ను బోధనేతర కార్యక్రమాల నుండి విముక్తి కలిగించాలని, ఉపాధ్యాయులకు స్వేచ్ఛగా పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని, నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలకు బదిలీ ఉపాధ్యాయులకు తక్షణమే పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి జీతాలు చెల్లించాలన్నారు. 18 రకాల డిమాండ్ల సాధనకై ధర్నా నిర్వహించడం జరిగింది. ఆ తదుపరి జిల్లా డి.ఆర్.ఓకు డిమాండ్లతో కూడిన మెమొరాండమ్‌ను సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, కో చైర్మన్లు ఓబులేష, లింగమూర్తి డిప్యూటీ సెక్రటరీ జనరర్లు రమణారెడ్డి, వెంకటేష్, సెక్రటరీ రత్నం, ట్రెజరర్ రహ్మాన్, ప్యాప్టో కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రామాంజనేయులు, సిరాజుద్దీన్, గోపాల్ రెడ్డి, మల్లికార్జున పిడి అసోసియేషన్ నాయకులు అక్కులప్ప, ప్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర నాయకులు వెంకట సుబ్బయ్య సూర్యుడు, కోటేశ్వరప్ప, రాజశేఖర్ మద్దతు తెలిపిన వైయస్ఆర్టిఏ నాయకులు నాగిరెడ్డి, శ్రీధర్ గౌడ్, ఎంఈఓ-2 అసోసియేషన్ నాయకులు రామచంద్ర, పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు పెద్దన్న గౌడ్, ప్రభాకర్, లక్ష్మినారాయణ తదితర సభ్య సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కక్కలపల్లి కాలనీ పంచాయతీలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్నా దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 02 ప్రభాతవార్త:

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం కక్కల పల్లి కాలనీ పంచాయతీ సచివాలయం 1 అండ్3 పరిధిలో మాజీజడ్పీటీసీవేణుగోపాల్,మాజీ కన్వీనర్ జయకృష్ణ, టీడీపీ నాయకులు కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా లతో కలసి ప్రజల సమస్య పరిష్కారంలో భాగంగా మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమంలో నిర్వహించి అక్కడ నివసించే ప్రజల నుంచి సమస్య లకు సంబందించిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సచివాలయం 1 లో 600 అర్జీలు, సచివాలయం 3 లో 800 అర్జీలను నాయకులకు అందజేశారు.ఈ కార్యక్రమం లోతెలుగుదేశం పార్టీ నాయకులు శీనా, రంగనాయకులు, రామకృష్ణ, కార్యకర్తలు ప్రజలు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వే పై గ్రామసభ

స్వామిత్వ సర్వేపై గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, అగస్ట్ 02 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలంలోని చిన్నం పల్లి గ్రామ పంచాయతీ శనివారం స్వామిత్వ కార్యక్రమం పై గ్రామంలో సర్వే గురించి గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించారు. గ్రామసభ లో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో ని ప్రతి ఇంటికి డ్రోన్ ద్వారా సర్వే చేసిన వాటిని క్షేత్ర స్థాయిలో అధికారులు సర్వే చేసి ఆస్తి కార్డులు ఇవ్వబడును అని గ్రామ ప్రజలు కి అవగాహన కల్పించరూ .ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ శివ శంకర్, పంచాయతీ కార్యదర్శి చరణ్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కవితా వీఆర్ ఓ రాజు, సర్వేయర్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు అలాగే గ్రామ మాజీ సర్పంచ్ మాధవ నాయుడు ,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచ్ మరినేని కొండయ్య , సంతోష్ నగర్ వెంకటరాముడు,అప్పయ్య, బీసి కాలనీ సంజీవ రాయుడు, తలమర్ల నారాయణ రెడ్డి, గుజ్జల తిరుమలేశ, సజ్జలకాలువ ఈడిగ శీన,ఈడిగ సురేంద్ర, సంతోష్ నగర్ విజయ్, మలపాటి రవి, కథలప్ప, పురుషోత్తంపాల్గొన్నారు .అలాగే గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంతోష నగర్ లోని డ్రైనేజ్ సమస్య ని పరిశీలించి వెంటనే క్లీన్ చేయించి సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు.

ఎన్డీఏ ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట

చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

పామిడి ఆగస్టు 2 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వ ం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని టిడిపి నేతలు కత్రిమల ప్రభాకరచౌదరి,బొల్లు శ్రీనివాసరెడ్డి,జింకల సంజీవ,కొట్టం మాలిక్,గౌసుపీరా, బొమ్మా మోహన్,చీమల రాము పేర్కొన్నారు.సూపర్ 6 లోని అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ పథకం ప్రారంభోత్సవాన్ని పురష్కరించుకొని శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపట్టానికి క్షీరాభిషేకంను టిడిపి నేతలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ప్రజాభ్యున్నతిని ఆకాంక్షస్తూ సంక్షేమ పథకాలును ప్రవేశపెడుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ 6 లోని మరో పథకమైన అన్నదాత సుఖీభవ,పిఎం కిసాన్ పథకం ఈ ఏడాదికి మొదటి విడతను ముఖ్యమంత్రి ప్రారంభించడం శుభపరిణామన

04ATP13_04ATP13.qxd 02-08-2025 PM 10:37 Page 1

రైతులకు నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పోల్స్ తయారీ కేంద్రంను ప్రారంభించిన మంత్రి సవిత

పోల్స్ తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సవిత

పెనుకొండ ఆగస్టు 2 ప్రభాతవార్త

నాణ్యతమైన విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యయమని మంత్రి సవిత అన్నారు . శనివారం పట్టణంలో పోల్స తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన తదనంతరం సభలో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం లో విద్యుత్ వ్యవస్థ న్విద్యశం అయ్యిందన్నారు ఒక్క అవకాశం అంటూ గత ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థ విధ్వంసం చేశారని తెలిపారు.గత ప్రభుత్వం లో విద్యుత్ వ్యవస్థపై కక్ష పెట్టుకున్న జగన్ దానిని విధ్వంసం చేసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవంతో అనతికాలంలోనే సరిదిద్దారని తెలిపారు. 1986లో మా తండ్రిగారైన ఎస్ రామచంద్ర రెడ్డి గారు ఇక్కడ ప్రజలకు అవసరాలకై పోల్ సెంటర్ ను ప్రారంభించారని కొన్ని అని వార్య కారణాలవల్ల మూతపడిందని 3.5 కోట్లతో పోల్ సెంటర్ ప్రారంభిచామన్నారు. రైతులకు వ్యవసాయ అవసరాలకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ తో పాటు ప్రజలకు నాణ్యమైన కరెంట్ ను ఎటువంటి అంతరాయాలూ లేకుండా కూటమి ప్రభుత్వం అందిస్తున్నామ న్నారు. సూర్యఘర్ పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర ఫలకాలను ఉచితంగానే అమర్చుతున్నామన్నారు. త్వరలో నియోజకవర్గంలో 3 సబ్ స్టేషన్ లకు భూమిపూజ చేయబోతున్నామని పూర్తి చేసిన 2 సబ్ స్టేషన్ లు కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మోటర్లకు మీటర్లు రద్దు చేశామన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం మేము చార్జీలు పెంచడం లేదని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 300 మంది రైతులకు అగ్రికల్చర్ కనెక్షన్ కూడా ఇచ్చామన్నారు గత ప్రభుత్వం కనీసం కేబుల్ కండక్టర్ కూడా ఇవ్వలేకపోయిందని తెలిపారు .వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించి రైతులను ఆందోళన చేసిందన్నారు.. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప విద్యుత్ శాఖ ఎస్సీ సంపత్ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

డి. హిరేహాళ్ ఆగస్టు 2 ప్రభాతవార్త

ఇది ప్రజా ప్రభుత్వం రైతుకు అండగా నిలిచే ప్రభుత్వం ఇది బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యయం. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ. ఇది ప్రజా ప్రభుత్వం రైతుకు అండగా నిలిచే ప్రభుత్వం ఇది బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం ఇది అందరి అభివృద్ధి కోరే ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి., రైతుల ఆదాయాన్ని అయిదారింతలు పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యయమని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం డి హీరేహాల్ మండలం గొడిసెలపల్లి గ్రామంలో మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేసే కార్యక్రమంలో ఆయన మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, రాయదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ మంజునాథ గౌడ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కుటుంబం ఎల్లప్పుడు ఆనందంగా ఉండాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వివిధ రకాల సాయం అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కోటి నెరవేర్చుకుంటూ వెళుతున్నామని, సూపర్ సిక్స్ లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామని ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం హామీ కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతుకి ఇచ్చిన హామీ మేరకు ఒక్కో రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయం ప్రారంభిస్తున్న ఈరోజు రైతులకు ఎంతో శుభదినం ఎమ్మెల్యే చెప్పారు. కేంద్రం ఇస్తున్న ఆర్థిక సహాయంతో కలుపుకొని మూడు విడతలగా ఈ సాయం విడుదల చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కాలవ సూచించారు.



ఆంజనేయ స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

అన్నదాత సుఖీభవ పి ఎం కిసాన్ మెగా చెక్కును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని 42,533 రైతు కుటుంబాలకు రూ.29.77 కోట్ల రూపాయలు తొలి దశలో విడుదల అయ్యాయని రాబోయే రెండు దశల్లో కలిపి ఏడాదికి రూ.90 కోట్లు ఈ పథకం కింద ఆర్థిక చేయూత లభిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. పెట్టుబడి సాయంతో పాటు పంటల బీమా అమలు చేస్తుండటం రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని, వీటితో పాటు రైతులకు అనేక విధాలుగా ప్రభుత్వం సహాయ, సహకారం అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. బహిరంగ మార్కెట్ లో గిట్టుబాటు ధర లభించనప్పుడు రైతు పంట ఉత్పత్తులను ఎం ఎస్ పి పై కొనుగోలు చేయడం, జొన్నలు కందులు, వేరుశనగ తదితర విత్తనాల పంపిణీ, సబ్సిడీపై రైతులకు అవసరమైన అధునాతన వ్యవసాయ పరికరాలు, కిసాన్ డ్రోన్లు, ట్రాక్టర్లు, డ్రిప్ స్ప్రింక్లర్స్ పరికరాలు విరివిగా ఇస్తున్నామన్నారు.ఎమ్మెల్యే కాలవ తన తనయుడు కాలవ భరత్ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా మండల పరిధిలోని మురడి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి శ్రావణ శనివారం పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మావతి, తహసిల్దార్ శ్రీనివాసులు, ఏవోలు కృష్ణకిషోర్ రెడ్డి, భాష, నిర్మల కుమార్, జగదీష్, ఎంపీఈవోలు, క్లస్టర్ ఇంఛార్జి తలారి గంగాధర్, ఎంపీటీసీ మొండి మల్లికార్జున, సింగిల్ విండో అధ్యక్షులు మల్లికార్జున రెడ్డి, హనుమంత రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రామాంజనేయులు తెదేపా నాయకులు నారాయణస్వామి, శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ మా కాశి వెంకటేశులు, మాజీ ఎంపిటిసి గుండ్లపల్లి వెంకటేశులు, గోవిందు, బోయ నాగయ్య, శంకర్, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

భారత సైన్యానికి 10 లక్షలు విరాళం

మొదటిపేజి తరువాయి... దత్తత తీసుకుని రూ.1,00,000 (ఒక లక్ష) విరాళం - వన్యప్రాణుల పరిరక్షణ కోసం ఇచ్చామన్నారు.చెన్నకేశవ వృద్ధాశ్రమానికి రూ.1,00,000 (ఒక లక్ష) విరాళం - 2024లో ప్రారంభించిన వార్షిక సహాయ ప్రతిజ్ఞలో భాగంగా సహాయం చేసినట్లు వెల్లడించారు.గత పదేళ్లుగా సేవా కార్యక్రమాలకు అంకితమవుతున్న ఆలూరు విరాట్ జన్మదినము.. 2024 సంవత్సరంలో - రూ.1 లక్ష చెన్నకేశవ వృద్ధాశ్రమానికి (వార్షిక సహాయ ప్రారంభం) ఇచ్చారు. 2023 సంవత్సరంలో - రూ.3.5 లక్షలు ఆర్డీటీ దివ్యాంగుల పాఠశాలకు (రెండు నెలల ఎమ్మెల్యే జీతం) ఇచ్చారు. అలాగే 2022 సంవత్సరంలో - రూ.2లక్షలు అనంతపురం ప్రభుత్వఆసుపత్రిలో బాధితుల బంధువుల కోసం షెడ్ ఏర్పాటు చేశారు. 2021 సంవత్సరంలో -రూ.10 లక్షలు నార్పల పీహెచ్సీ స్కానింగ్మిషన్ - గ్రామీణ గర్భిణీ స్త్రీల కోసం ఏర్పాటు చేశారు. 2020 సంవత్సరంలో - రూ.50 లక్షలు కోవిడ్ కేర్ సెంటర్ ఎస్ ఆర్ ఐ టి, సింగనమల (60 పడకలు, ఆక్సిజన్, పీపీఈ కిట్లు, ఆహారం, అంబులెన్స్, టెలీమెడిసిన్) ఇచ్చినట్లు వారు తెలియజేశారు.. ఇదేవిధంగా 2019, 2018, 2017, 2016 సంవత్సరాల్లో కుమారుడు విరాట్ పుట్టినరోజు సందర్భంగా ప్రజలది రూపాయలతో వివిధ సేవాకార్యక్రమం నిర్వహించినట్లు ఆలూరు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ ప్రయాణం ఒక చిన్న ఆలోచనగా మొదలై.. ఇప్పుడు మా కుమారుడిలో కరుణ, కృతజ్ఞత, బాధ్యత వంటి విలువలను పెంపొందించే దీర్ఘకాలిక జీవనపాఠంగా మారింది అన్నారు. ఈసేవాయాత్రలో మా కుటుంబాన్ని ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తున్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్రప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, సింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులుతెలిపారు. మీఅందరి ఆశీర్వాదం తమ కుమారుడు ఆలూరు విరాట్పై ఉండాలని వారు కోరారు.

అన్నదాత సుఖీభవ రైతన్నకు భరోసా

- కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది
- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, ఆగస్టు 2 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందచేస్తున్న అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ రైతన్నకు భరోసా అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం పట్టణంలోని మార్కెట్ యార్డ్లో 2025-26 ఏడాదికి సంబంధించి అన్నదాత సుఖీభవ మొదటి విడత ప్రారంభోత్సవ



మెగా చెక్కును రైతులకు అందచేస్తున్న దృశ్యం

కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంజూరైన మెగా చెక్కును టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్తో కలిసి ఎమ్మెల్యే రైతులకు అందచేశారు. టిడిపి మండల అధ్యక్షుడు రామన్నచౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. రాష్ట్ర సాయం 5 వేలు, కేంద్ర సాయం 2 వేలు కలిపి 7 వేలను నేరుగా రైతన్నల ఖాతాలో జమచేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 27,520 మంది రైతులకు గాను 19.26 కోట్లను అందచేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల మేలు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు 24 గంటలు శ్రమిస్తున్నారని కొనియాడారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 5 పథకాలను అమలు చేశామని చెప్పారు. అలాగే ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ఆగస్టు 15 అమలు చేసి మహిళలకు కానుకగా ఇవ్వబోతున్నామ న్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతిపక్ష పార్టీకి భయం పట్టుకుందన్నారు. స్థానిక సంస్థలతో పాటు, మిగిలిన ఎన్నికల్లో కూడా వారికి ఓటు అడిగే హక్కు లేదని విమర్శించారు. అంతకుముందు ఎమ్మెల్యే పాత గుంతకల్లు నుండి ఎడ్ల బండిలో రైతులతో కలిసి ర్యాలీగా బయలుదేరి మార్కెట్ యార్డ్కు చేరుకున్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ మాట్లాడుతూ గత పాలకులు రైతులకు డ్రిప్పులు పంపిణీ చేస్తామని మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 90 శాతం సబ్సిడీతో డ్రిప్పులు పంపిణీ చేశామని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఒ లీనా వసుంధర మాట్లాడుతూ ఏవైనా సాంకేతిక కారణాలవల్ల రైతులకు డబ్బులు జమ కాకపోతే రైతు భరోసా కేంద్రాల్లో ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామన్నారు. అలాగే కౌలురైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 2, 3వ విడతల్లో వారికి నగదు జమ అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కెసి హరికుమార్, పట్టణ అధ్యక్షుడు బోయ గుణశేఖర్, మార్కెట్యార్డ్ చైర్పర్సన్ సుగాలి లక్ష్మీదేవి, జెడ్పిటిసి కదిరప్ప, నాయకులు బండారు ఆనంద్, ఆర్డీఒ శ్రీనివాస్, ఏడిఏ సత్యనారాయణ, తహశీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారిని లీనా వసుంధర, తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్యాదవ్, ఫజులు, బిజెపి నాయకులు కొలిమి రామాంజనేయులు, జనసేన నాయకులు వాసగిరి మణికంఠ, నాయకులు గుజరి మహమ్మద్ఖాజా, హనుమంతు, నందీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంలో కళ్యాణదుర్గం ఆదర్శంగా నిలవాలి

- డ్రోన్ల ఆపరేటర్ కావాలంటే కళ్యాణదుర్గంకు వచ్చేలా యువతకు శిక్షణ
- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఆగస్టు 2 ప్రభాతవార్త :

వ్యవసాయంలో కూలీల కొరత కారణంగా పెరుగుతున్న సమస్యలను అధిగమించేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన డ్రోన్ల సహాయంతో అనేక వ్యవసాయ పనులు నిర్వహించుకోవచ్చని, డ్రోన్ల వినియోగంలో కళ్యాణదుర్గం ఆదర్శంగా నిలవాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అనిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం ప్రజావేదికలో నిర్వహించిన రైతు సదస్సులో భాగంగా వ్యవసాయంలో పంటలకు క్రిమిసంహారక మందులు పిచికారి చేసేందుకు డ్రోన్ లు ఎంతో ఉపయోగమని తెలిపారు. కళ్యాణదుర్గం ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు డ్రోన్ల నిర్వహణలో శిక్షణ ఇచ్చి ఆపరేటర్లుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఎవరికైనా డ్రోన్ ఆపరేటర్ కావాలంటే కళ్యాణదుర్గంకు వచ్చేలా పరిస్థితులు మారబోతున్నాయని తెలిపారు. కనుక నియోజకవర్గంలోని రైతులు సంఘాలుగా ఏర్పడి డ్రోన్లను ఆయా గ్రామాలలో ఉపయోగించుకునేందుకు ముందుకు రావాలన్నారు. వ్యవసాయంలో ఉపయోగపడే డ్రోన్ 10 లక్షల ఖరీదు అవుతుందని, ప్రభుత్వం 2 లక్షలు సబ్సిడీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని గ్రామీణ రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజా వేదిక ఆవరణలో డ్రోన్ పనిచేసే తీరును ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చి, మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

- నియోజకవర్గంలో 50,595 మంది రైతుల ఖాతాల్లోకి 35.42 కోట్లు జమ
- కళ్యాణదుర్గం జీవనాడి బీటీపీ కుందుర్తి బ్రాంచ్ కెనాల్ నిర్మాణాలు సుకాలంలో పూర్తి
- 114 చెరువులకు హామీ ఇచ్చిన సమయంలోపునే సాగునీరు అందిస్తాం
- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు అన్నదాత సుఖీభవపీఎం కిసాన్ పథకంలో భాగంగా రైతులకు తొలి విడత వ్యవసాయ పెట్టుబడి సహాయాన్ని కూటమి ప్రభుత్వం విడుదల చేసి మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి క్యాంపు కార్యాలయంలోని



కళ్యాణదుర్గం రైతు లబ్ధిదారులకు అన్నదాత సుఖీభవ చెక్కు అందజేస్తున్న దృశ్యం

రైతు సమావేశంలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు

ప్రజా వేదికలో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 50, 595 మంది రైతులకు రూ.35.42 కోట్ల పెట్టుబడి సహాయాన్ని అందజేసే చెక్కును రైతులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన రైతు సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో తిలకించిన అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా దర్శి మండలం వీరాయపాలెం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించారన్నారు. కళ్యాణదుర్గం రైతుల ఖాతాల్లోకి నగదు జమ కావడంతో రైతుల్లో ఆనందం కనిపిస్తోందని అన్నారు. అంతేకాకుండా కళ్యాణదుర్గం ప్రాంతా రైతులకు ఎన్నికలలో బీటీపీ కుందుర్తి బ్రాంచ్ కెనాల్ కాలువల నిర్మాణాలను పూర్తి చేసి 114 చెరువులకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వ సహకారంతో నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే కాలువ నిర్మాణ పనులు సాగుతున్నాయని అనుకున్న సమయానికి సాగునీరు అందించబోతు న్నామని హర్షధ్వనాల మధ్య తెలిపారు. అలాగే రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ కేంద్ర ప్రభుత్వ సహకారంతో శరవేగంగా పనులు జరుగుతున్నాయని వచ్చే 2027 నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తారన్నారు. రాయలసీమకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన హంద్రీనీవా పథకానికి ఈ ఏడాది ఏకంగా 3800 కోట్లు కేటాయించి కాలువ వెడల్పు చేసి, లైనింగ్ కూడా చేయడం జరిగిందని, 10 పంపుల ద్వారా నీటిని సైతం మన జిల్లాకు తీసుకువచ్చారని, ఇప్పటికే జీడిపల్లి రిజర్వాయర్ నిండిందని, త్వరలోనే జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, చెరువులు నింపి రైతులకు, ప్రజలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చూస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కాగా కళ్యాణదుర్గం పట్టణంలో 2009 నుంచి 2024 వరకు రోడ్డు వెడల్పు పనులు జరుగుతూనే ఉన్నాయని, అప్పటి నాయకులు అభివృద్ధి చేయకుండా నానబెడుతూ వచ్చారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలు, భవనాల యజమానులతో సంప్రదించి, అందరి సహకారంతో మురుగునీరు రోడ్లమీదకు రాకుండా మెరుగైన డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేశామని పనులు కూడా వేగంగా సాగుతున్నాయి అన్నారు. మహిళా ప్రజాప్రతినిధిని మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి అసభ్యంగా దూసిస్తే, జగన్ రెడ్డి నెల్లూరుకు వచ్చి ఆయన్ను పరామర్శించడం సిగ్గుచేటు అన్నారు. గంజాయి బ్యాచ్, దొంగలు బ్యాచ్లను పరామర్శించేందుకు వెళ్తున్నాడంటే లిక్కర్ స్కామ్ లో ఎప్పుడు జైలుకు పోతానోనన్న భయం పట్టుకుందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిని నియోజకవర్గానికి తీసుకువచ్చి రైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ద్వారా అందించేలా చూస్తామన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతంలో వ్యవసాయంలో పంటలకు మందు పిచికారి చేసేందుకు వీలుగా డ్రోన్లను వినియోగంలోకి తెచ్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్లకు 80 శాతం వరకు సబ్సిడీ ఇస్తోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని పలువురు రైతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా తొలి విడత వ్యవసాయ పెట్టుబడి సహాయాన్ని అందజేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి వ్యవసాయ పరికరాలు కూడా సబ్సిడీతో అందించేందుకు కృషి చేస్తున్నారని, ప్రధానంగా జీడిపల్లి రిజర్వాయర్ ద్వారా కళ్యాణదుర్గం చెరువులకు నీరు తీసుకొస్తున్న ప్రయత్నాన్ని ప్రశంసించారు. సమావేశానికి ముందు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి, మున్సిపల్ మాజీ చైర్మన్ బిక్కీ రామలక్ష్మి గోవిందప్ప, మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

9న ఆదివాసీ గిరిజన దినోత్సవానికి ఆర్థిక సాయం అందించండి

- ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ (ఈటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య వినతి

అనంతపురం,ఆగస్టు 2 ప్రభాతవార్త

ఈ నెల 9న ఆదివాసీ గిరిజన దినోత్సవం నిర్వహించుకోవడానికి ఆర్థిక సాయం అందించాలని ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ (ఈటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు వెంకట్రామయ్య వినతి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆదివాసి గిరిజన దినోత్సవం ఈ నెల 9న నిర్వహించుకోవడం ఆనవాయితీ అని, అందులో భాగంగా నగరంలోని స్థానిక అశోక్ నగర్లోని నేతాజీ పార్కులో తాము ఈటిఎఫ్ తరపున ఘనంగా సభ నిర్వహించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నామని కావున ప్రభుత్వం తరపున గ్రాంటు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశాడు. దీనికి సానుకూలంగా స్పందించిన అధికారి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాడు.

ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న ఈటీఎఫ్ అధ్యక్షుడు వెంకటరామయ్య తదితరులు

ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నాం

మొదటిపేజి తరువాయి... త్వరలోనే నిధుల జమ చేస్తామని వెల్లడించారు. మండలంలో ఉన్న చేనేతలకు కొత్తగా 65 వర్క్ షెడ్లు మంజూరయ్యాయని, మరో 271 మందికి పనిముట్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. తాగునీటి పరిష్కారానికి సోమందేపల్లి మండలంలో తొమ్మిది ఆర్వో ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. ఏడాదిలో సోమందేపల్లి మండలంలో రూ.5.70 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. సోమందేపల్లి టౌన్ లో రూ.4.37 కోట్ల ఉపాధి హామీ నిధులతో రోడ్లు నిర్మించామన్నారు. మండలంలో రూ.16.50 లక్షల విలువైన సీఎఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామన్నారు. సోమందేపల్లి నుంచి అడ్డాకుల పల్లెకు రోడ్డు మంజూరైందని, త్వరలో నిర్మించబోతున్నామని వెల్లడించారు. బీసీ బాలికల హాస్టల్ మంజూరైందని, వీలైనంత వేగంగా హాస్టల్ కు వసతి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

జాతీయ విద్యా విధానం పై శిక్షణ

హాజరైన అనంత, సత్యసాయి జిల్లాల ఆచార్యులు

సదస్సుకు హాజరైన ప్రముఖులు

హిందూపురం ఆగస్టు 2 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి, అనంతపురం జిల్లాల పరిధిలో ఉన్న శ్రీ సరస్వతీ విద్యా మందిరాలలో పనిచేస్తున్న ఆచార్యులకు జాతీయ విద్యా విధానంపై శిక్షణ అందించే ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం శనివారం ప్రారంభమైంది. ప్రతి ఏటా ఎంపిక చేసిన సరస్వతి విద్యా మందిరాల్లో ఉపాధ్యాయులకు శిక్షణ అందించే కార్యక్రమం నిర్వహించడం ఆనవాయి తీగా వస్తున్న క్రమంలో ఈసారి హిందూపురం రూరల్ మండలం సంతేబిదనూరు ఏర్పాటు చేయడం విశేషం. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా సాంకేతికను జోడించి ఆధునిక విద్యా బోధన చేయడం, విద్యార్థుల్లో కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించడం మొదలు అంశాలపై శని ఆదివారాల్లో రెండు రోజులపాటు శిక్షణ